# 102 (New Syllabus) III

Total No. of Questions – 16
Total No. of Printed Pages – 4

Regd. No. | | | | | | | | | | |

**Part - II**
**TELUGU, Paper – I**
**(Second Language)**

*Time : 3 Hours]* *[Max. Marks : 100*

గమనిక : ప్రశ్నపత్రం ప్రకారము సమాధానాలను వరుస క్రమంలో రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. **1 × 6 = 6**

(1) తోడంబుట్టువు లందఱుం – – – – – – – కావింపవే

(2) ఎన్నో యేండ్లు – – – – – – పాషాణముల్

II. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(1) తిన్నడు శివుణ్ణి తన ఊరికి రమ్మని పిలిచిన తీరును తెలుపండి.

(2) 'కపాల మోక్షం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

III. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(1) హాస్యం యొక్క లక్షణాలను తెలుపండి.

(2) 'కలవారి కోడలు కలికి కామాక్షి' లోని సారాంశాన్ని వివరించండి.

IV. క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం రాయండి. **2 × 4 = 8**

(1) 'కుంకుడాకు' కథా సారాంశాన్ని రాయండి.

(2) 'అంపకం' ఆధారంగా తండ్రి, కూతుళ్ళ అనుబంధాన్ని వివరించండి.

(3) 'ఎచ్చరిక' పాఠ్యభాగ సారాంశాన్ని తెలియజేయండి.

(4) 'దహేజ్' కథలోని వివాహ సంప్రదాయాన్ని వివరించండి.

V. క్రింది వాటిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. $2 \times 3 = 6$

(1) దీనికిట్టి దురవస్థ వాటిల్లె నీద్యచరిత

(2) ధర్మము వహించు జనుండు కృతార్థుఁడెయ్యెడన్

(3) అధికార ముద్రికలంతరించె

(4) సవతి బిడ్డలపోరు మనకేలా !

VI. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానములు రాయండి. $2 \times 3 = 6$

(1) నకులుని గుణాలను పేర్కొనండి.

(2) నందీశ్వరుడు రావణుని ఎందుకు శపించాడు ?

(3) శ్మశానంలోని అభేద భావాన్ని తెలపండి.

(4) వేములపల్లి పేర్కొన్న వీరత్వాన్ని తెలపండి.

VII. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 3 = 6$

(1) బొడ్డుచర్ల తిమ్మన గురించి వివరించండి.

(2) కందుకూరి సంస్కరణలను పేర్కొనండి.

(3) సూర్యకాంతమ్మ గారిని గురించి తెలుపండి.

(4) అతలాకుతలాన్ని విశ్లేషించండి.

VIII. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (పాఠ్యాంశ కవులు / రచయితలు) $2 \times 3 = 6$

(1) ధూర్జటి కవి గురించిన విశేషాలేమిటి ?

(2) వేములపల్లి శ్రీకృష్ణ సాహిత్య, రాజకీయ జీవితాన్ని సంగ్రహంగా తెలపండి.

(3) దేవులపల్లి కృష్ణశాస్త్రి గురించిన విశేషాలేమిటి ?

(4) యార్లగడ్డ బాలగంగాధర రావు గురించిన విశేషాలేమిటి ?

IX. క్రింది వానిలో ఒక దానికి లేఖ రాయండి. $1 \times 5 = 5$

(1) కళాశాల ప్రధానాచార్యులకు బదిలీ పత్రం (టి.సి) కోరుతూ లేఖ రాయండి.

(2) మీ విద్యాభ్యాసాన్ని గురించి తెలియజేస్తూ తల్లిదండ్రులకు లేఖ రాయండి.

X. క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి సంధి పేరు, సూత్రము వ్రాయండి. **4 × 3 = 12**

(1) రూపాతిశయము (2) ఆత్మైక (3) వహ్న్యస్త్రము

(4) పేరెన్నిక (5) తోడఁబుట్టిన (6) అమరేంద్రుడు

(7) వేసరవోయినవి (8) వేడుకెల్ల

XI. క్రింది పదాలలో **నాల్గింటికి** విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. **4 × 2 = 8**

(1) దివ్యస్యందనము (2) వేటకుక్కలు (3) రజనీచరులు

(4) అసత్యము (5) కాళిదాస భారవులు (6) తుంగభద్రా నది

(7) స్వాహావల్లభుడు (8) నలుదిక్కులు

XII. క్రింది పదాలలో **ఐదింటికి** పద దోషాలను సవరించి సరైన రూపాలను రాయండి. **5 × 1 = 5**

(1) వూరు (2) ఇనాయక (3) స్మశానం (4) బాష (5) ద్రుశ్యం

(6) భాద (7) ద్రుతం (8) బోదన (9) సనివారం (10) యెలుక

XIII. క్రింది ఆంగ్ల వాక్యములను తెలుగు లోనికి అనువదించండి. **5 × 1 = 5**

(1) Health is wealth.
(2) New Delhi is the capital of India.
(3) Ramayana was written by Valmiki.
(4) A friend in need is a friend indeed.
(5) The Earth revolves around the Sun.

XIV. ఈ క్రింది గద్యాన్ని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **5 × 1 = 5**

మన జానపద కళల్లో ఒకానొక విశిష్టమైన కళారూపం తోలుబొమ్మలాట. ఇది క్రీ.పూ. 3వ శతాబ్దం నాటికే చాలా ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తుంది.తెల్లటి వస్త్రాన్ని తెరగా అమర్చి, దానిపై దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శిస్తారు. ఈ తోలు బొమ్మలు ఆంధ్రదేశంలోని ప్రాచీన ఓడరేవుల ద్వారా భారతీయులతోబాటు విదేశాలకు వెళ్ళాయి. నేడు పాశ్చాత్య దేశాలలో గొప్పగా చెప్పుకొనే ఛాయా ప్రదర్శనలకు ఈ తోలు బొమ్మలే మూలం. మన దేశంలో ఈ ఆటలో భారత, రామాయణ కథలను ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. ఈ ఆటలోని అల్లాటప్పగాడు, బంగారక్క, జుట్టుపోలిగాడు, కేతిగాడు వంటి హాస్య పాత్రలు గ్రామీణుల మనసులపై విశేషమైన ముద్రవేసాయి. వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచే ఇటువంటి కళారూపాలను కాపాడుకోవడం మన ప్రస్తుత కర్తవ్యం.

ప్రశ్నలు :

(1) తోలు బొమ్మలాటలో ఏ కథలు ఎక్కువ ప్రదర్శిస్తారు ?

(2) తోలు బొమ్మలాటలు ఎప్పటి నుండి ప్రచారంలో ఉన్నాయి ?

(3) విదేశాలలోని ఛాయా ప్రదర్శనకు మూలమేది ?

(4) మన ప్రస్తుత కర్తవ్యం ఏమిటి ?

(5) తోలు బొమ్మలాట లోని హాస్యపాత్రలేవి ?

XV. క్రింది వానిలో ఐదింటికి ఏక వాక్య/పద సమాధానం రాయండి. **5 × 1 = 5**

(1) సారమేయరూపాన ఉన్నదెవరు ?

(2) తిన్నని గ్రామ పేరేమిటి ?

(3) పౌలస్త్యుడు ఎవరు ?

(4) జాషువా జన్మస్థలమేది ?

(5) వేములపల్లి శ్రీకృష్ణ పేర్కొన్న అమరకవి ఎవరు?

(6) శ్రీరంగం నారాయణబాబుకు శ్రీశ్రీ ఏమవుతాడు?

(7) పావరాజు రాసిన యక్షగానం పేరేమిటి ?

(8) 'చేయెత్తి జైకొట్టు తెలుగోడా' గేయం ఏ చిత్రంలో ఉంది ?

XVI. ఈ క్రింది వానిలో ఐదింటికి ఏక వాక్య/పద సమాధానాం రాయండి. **5 × 1 = 5**

(1) నారదుని వీణ పేరు ఏమిటి ?

(2) రాయలవారు రాసిన నాటకం పేరేమిటి ?

(3) కందుకూరి స్థాపించిన ఒక పత్రిక పేరు తెల్పండి.

(4) కలవారి కోడలు పేరేమి ?

(5) ప్రాడిజీ అంటే ఏమిటి ?

(6) మానవ సంబంధాలు దేనిపై ఆధారపడి ఉంటాయి ?

(7) చేమకూర వేంకట కవి రచించిన కావ్యం ఏది ?

(8) హాసము అనగా ఏమిటి ?